## సీఐఎస్ఎఫ్ రైజింగ్ డే వేడుకల్లో ఆకట్టుకున్న బలగాల విన్యాసాలు

హాకీంపేటలో సీఐఎస్ఎఫ్ 54వ రైజింగ్ డే ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పాల్గొని సీఐఎస్ఎఫ్ దళాల గౌరవ వందనం స్వీకరించారు. రైజింగ్ డే సందర్భంగా సీఐఎస్ఎఫ్ బలగాలు ప్రత్యేకంగా ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ తమిళిసై, డిజీపి అంజనీకుమార్, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.








# హైదరాబాద్ వార్త

# ఆటలమ్మతో ఆటలొద్దు..

## నగరంలో పెరుగుతున్న చికెన్‌పాక్స్



**లక్షణాలు ఎలా ఉంటాయి?..**

● ఇది సోకిన వారిలో కొన్ని నీటిపొక్కుల వంటివి, మరికొంత ర్యాష్ వంటిది ఒంటి మీద కనిపిస్తుంది. తలనొప్పి, జ్వరంతో ఆకలి తగ్గుతుంది ● దగ్గు గొంతు బొంగురు పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తొలుత జ్వరంతో మొదలై ఆ తర్వాత తల నుంచి ప్రారంభించి కింది వైపునకు ఈ దద్దుర్లు వస్తూ పెరుగుతూ పోతుంటాయి ● ర్యాష్ కనిపించిన తర్వాత నాలుగు ఐదు రోజుల తర్వాత నుంచి తమ నుంచి మరొకరికి వ్యాపించవచ్చు. ఈ ర్యాష్‌లో కాస్తంత దురదగా కూడా ఉండవచ్చు. ఇది వచ్చిన పిల్లలు స్కూల్‌కు వెళ్లకుండా చూసుకోవాలి. పెద్దలైతే బయటకు వెళ్లకుండా, ఇతరులకు దూరంగా ఉండాలి.

**రోగి విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలేమిటీ?..**

● రోగికి నిత్యం తగినంత ద్రవాహారం ఇస్తూ డీహైడ్రేట్ కాకుండా చూసుకోవాల్సి ఉంటుంది ● ఉప్పు, మసాలాలు వీలైనంత తక్కువగా ఉండే ఆ హారాన్ని ఇవ్వడం మంచిది. ఆహారంలో ఎలాంటి పత్యాలు పాటించాల్సిన అవసరం లేదు ● రోగి అన్నం నమల లేక పోతుంటే, దాన్ని ద్రవ రూపంలోకి మార్చి ఇవ్వడం మేలు.

### జ్వరంతోపాటు ఒంటిపై పొక్కులు, ఎర్రటి దద్దుర్లు

### రెండు నుంచి తొమ్మిదేళ్ల పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తున్న అంటువ్యాధి

### పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

హైదరాబాద్, మార్చి 12 ప్రభాతవార్త : నగరంలో చికెన్ పాక్స్ కేసులు పెరుగుతున్నాయి. దీన్ని ఆటలమ్మ అని కూడా అంటారు. ఆటలాడే వయసు లో చిన్నారుల్లో కనిపిస్తుంది. కేవలం చిన్నపిల్లలోనే కాదు అప్పుడప్పుడు పెద్ద వారికి, గర్భవతులకు వస్తుంది. చికెన్‌పాక్స్ ఇప్పుడు సాధారణ జలుబు, ఫ్లూలాగే ఎక్కువగా కనిపిస్తోంది. అందునా పెద్దలతో పోలిస్తే పిల్లల్లో మరీ ఎక్కువ ఇది రెండు నుంచి తొమ్మిదేళ్ల పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తుంటుంది. అంటువ్యాధులలో చికెన్‌పాక్స్ చాలా సాధారణంగా కనిపించే వైరస్. వారిసెల్లా జోస్టర్ అనే వైరస్ వల్ల ఇది వస్తుంది. మొదట ఒకసారి వచ్చి ఉన్నా. లేదా దీని కోసం వ్యాక్సిన్ తీసుకొని ఉన్నా మళ్లీ మరోసారి రావడం చాలా తక్కువ. కానీ ఇంతవరకూ ఎప్పుడూ చికెన్‌పాక్స్‌కు గురికాని వారిలో ఇది కనిస్తుంది. చికెన్‌పాక్స్ ఒకరి నుంచి మరొకరికి నేరుగా వ్యాపిస్తుంటుంది. ఇది వచ్చినవారి ఒంటిపై పొక్కులు, దద్దుర్ల వంటివి కనిపిస్తాయి. ఇది సోకిన వారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు గాలి, తుప్పర్ల ద్వారా ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. మనలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు ఇది చాలా ఇబ్బంది పెడుతుంది. తగ్గడమూ ఒకింత కష్టమవుతుంది.

ఒంటిమీద వచ్చే ఈ దద్దుర్ల వంటివి దశలవారీగా వస్తున్నట్లు కనిపిస్తాయి. మొదట వచ్చిన ఎర్రటి దద్దుర్లు ఒకటి నుంచి రెండు రోజుల్లో దగ్గుతాయి. ఆ తర్వాత వచ్చిన దద్దుర్లు మెల్లగా తగ్గడం మొదలుపెట్టినట్లుగా ఎండిపోతూ ఉంటాయి. ఐదు నుంచి ఏడు రోజుల పాటు ప్రతిరోజూ ఇలా కొత్త కొత్త దద్దుర్లు కనిపిస్తూనే ఉంటాయి. పదిరోజుల్లో ఇవన్నీ పూర్తిగా మానుబట్టాక మాత్రమే పెద్దలు కూడా కార్యాలయాలకు, బయటకు వెళ్లాలి. దద్దుర్లనూ వాటి తీరును చూడగానే డాక్టర్లు, వాటిని గుర్తించి చికెన్‌పాక్స్‌ను నిర్ధారణ చేస్తారు. అవసరమైతేనే ల్యాబ్ టెస్ట్ ద్వారా నిర్ధారణ చేయాల్సి వస్తుంది. దాని మానాన దాన్ని వలిసేసినా చికెన్‌పాక్స్ వచ్చి ఆ తర్వాత తనంతట తానే తగ్గిపోతుంది. అయితే కేవలం వ్యాధి కలిగించే బాధ నుంచి ఆ దుద్దుర్ల దురద నుంచి ఉపశమనం కలిగించడానికి వ్యాధి కలిగించే బాధ నుంచి తర్వాత మరికొన్ని కాంప్లికేషన్లు రాకుండా ఉండటానికి వ్యాధి తీవ్రతను తగ్గించడానికి డాక్టర్లు మందులను సూచిస్తారు. అయిలే కొన్నిసార్లు తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తుంది. దీనివల్ల వచ్చే అనర్థాలలో ముఖ్యమైనది పెద్దల్లో కనిపించే నిమోనియా, చికెన్‌పాక్స్ వల్ల వచ్చే ఈ దుష్ప్రభావాన్ని వారిసెల్లా నిమోనియా అంటారు. చికెన్ పార్స్ నివారించే వ్యాక్సిన్ అన్ని చోట్లా లభ్యమవుతోంది. దీన్ని రెండు డోసుల లో ఇస్తారు. పిల్ల లకు దీన్ని 12-18 నెలల వయసులో మొదటి మోతాదు ఇస్తారు. అలాగే 4-6 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు రెండో డోస్ ఇస్తారు. ఈ వ్యాక్సిన్ తీసుకోని వారు గతంలో చికిఎన్‌పాక్స్ రాని వారు.. ఇది సోకినవారిని నుంచి దూరంగా ఉండాలి.



**లక్షణాలు ఎలా ఉంటాయి?..**

● ఇది సోకిన వారిలో కొన్ని నీటిపొక్కుల వంటివి, మరికొంత ర్యాష్ వంటిది ఒంటి మీద కనిపిస్తుంది. తలనొప్పి, జ్వరంతో ఆకలి తగ్గుతుంది ● దగ్గు గొంతు బొంగురుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తొలుత జ్వరంతో మొదలై ఆ తర్వాత తల నుంచి ప్రారంభించి కింది వైపునకు ఈ దద్దుర్లు వస్తూ పెరుగుతూ పోతుంటాయి ● ర్యాష్ కనిపించిన తర్వాత నాలుగు ఐదు రోజుల తర్వాత నుంచి తమ నుంచి మరొకరికి వ్యాపించవచ్చు. ఈ ర్యాష్‌లో కాస్తంత దురదగా కూడా ఉండవచ్చు. ఇది వచ్చిన పిల్లలు స్కూల్‌కు వెళ్లకుండా చూసుకోవాలి. పెద్దలైతే బయటకు వెళ్లకుండా, ఇతరులకు దూరంగా ఉండాలి.

**రోగి విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలేమిటీ?**

● రోగికి నిత్యం తగినంత ద్రవాహారం ఇస్తూ డీహైడ్రేట్ కాకుండా చూసు కోవాల్సి ఉంటుంది ● ఉప్పు, మసాలాలు వీలైనంత తక్కువగా ఉండే ఆ హారాన్ని ఇవ్వడం మంచిది. ఆహారంలో ఎలాంటి పథ్యాలు పాటించాల్సిన అవసరం లేదు ● రోగి అన్నం నమలలేకపోతుంటే, దాన్ని ద్రవరూపంలోకి మార్చి ఇవ్వడం మేలు.

# ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంతో..

# వాహన చోదకులకు కష్టాలు

## కూకట్‌పల్లిలో తీవ్ర రూపం దాల్చిన ట్రాఫిక్ ▼ అడుగడుగునా అక్రమ పార్కింగ్

బాలానగర్ జోన్ ప్రతినిధి, మార్చి 12 ప్రభాతవార్త: ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో కూకట్‌పల్లి జాతీయ రహదారితోపాటు అంతర్గత రోడ్లలో ఓ వైపు వ్యాపారుల ఇష్టారాజ్యం మరో వైపు ట్రాఫిక్ పోలీసులు నిర్లక్ష్యంతో ట్రాఫిక్ సమస్యలు నానాటికి పెరిగిపోతున్నాయి. కూకట్‌పల్లి, మూసాపేట, బిఆర్ అంబేద్కర్ చౌరస్తా, కెపిహెచ్‌బికాలనీ, భాగ్యగనగర్‌కాలనీ, హైదర్‌నగర్, నిజాంపేట చౌరస్తా తదితర ప్రాంతాల్లోని జాతీయ రహదారిపై అడుగడుగునా ట్రాఫిక్ జాంలతో వాహనాలు రోడ్లపై బారులు తీరుతున్నాయి. అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు రోజు రోజుకు ఎక్కువవుతున్నాయి. ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుని వాహనదారులు ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ఇబ్బందులకు గురవుతున్నా, అదేదో చోద్యంలా చూస్తూ ట్రాఫిక్ నిర్వహణను గాలికి వదిలేసి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కిలోమీటర్ల మేర రహదారులపై నిలిచిపోయి బారులు తీరుతున్నాయి. ప్రధాన రహదారులన్నీ 'ట్రాఫిక్ జాంలతో కికిక్కిరిసిపోయి వాహనదారులను బెంబేలెత్తిస్తున్నాయి. వాణిజ్య సముదాయాలకు కేంద్ర బిందువులుగా కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే కూకట్‌పల్లి, కెపిహెచ్‌బికాలనీ, భాగ్యనగర్‌కాలనీ, ప్రాంతాల్లో ప్రస్తుతం ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారింది. ప్రధాన రహదారులపై కొనుగోలు దారులను ఆకర్షిస్తూ అనేక వ్యాపార వాణిజ్య సముదాయాలు వెలిశాయి. ప్రధానంగా జ్యువెలరీ, వస్త్ర దుకాణాలు, హోటళ్ళు, బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్ళు, ప్రైవేట్ ఆసుపత్రులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు రహదారులకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో వెలిశాయి. అనేక వ్యాపార సముదాయల ముందే నిబంధనలకు విరుద్ధంగా రహదారులనే అక్రమ పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తుంటారు. దీంతో రహదారులు కుంచించుకుపోయి ట్రాఫిక్ ససమ్య జఠిలంగా మారుతోంది. చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారస్తులు, ఆటోవాలాల అక్రమ పార్కింగ్‌తో ప్రధాన రహదారులు, వాటి ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురవుతూ వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలను సృష్టిస్తున్నాయి. దీంతో ఏ రహదారి చూసినా వాహనదారులతో కిక్కిరిసి పోయి ట్రాఫిక్ పద్మవ్యూహాలను తలపిస్తున్నాయి. గంటకు వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో ఉదయం ,సాయంత్రం వేళల్లో రద్దీ ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ కొద్ది సేపు ట్రాఫిక్ జాం అయినా రెండు వైపులా వాహనాలు బారులు తీరుతాయి. ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా ట్రాఫిక్ పోలీసులు పూర్తి దృష్టి వాహనాల క్రమబద్ధీకరణపైనే పెట్టాలనే ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయి. అదే సమయంలో ఉల్లంఘనులపై చాలానాలతో నియంత్రించాలనే సూచనలు ఉన్నాయి. వాస్తవాంగా చూస్తే ట్రాఫిక్‌ను గాలికి వదిలేసి రద్దీ వేళల్లో ఉల్లంఘనుల వెంట పడుతున్నారు. కార్యాలయాలకు వెళ్ళే వేళ వాహనాల తనిఖీల పేరుతో సమయం వృధా చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఉదయం , సాయంత్రం వేళల్లో తీవ్ర రద్దీ నెలకొంటుంది. ఉదయం ఎనిమిది గంటల నుంచి 10 గంటల వరకు సాయంత్రం ఐదు గంటల నుంచి 8 గంటల వరకు వేలాది సంఖ్యలో వాహనదారులు రహదారులపై బారులు తీరుతారు.

**సమస్యల్ని సృష్టిస్తోన్న ట్రావెల్ బస్సులు**

జాతీయ రహదారిపై ఎక్కడ చూసినా ప్రైవేట్ ట్రావెల్ బస్సుల హాల్‌చల్ అధికంగా ఉంటుంది. వివిధ ప్రైవేట్ ట్రావెల్స్‌కి చెందిన బస్సులు రహదారులను ఆక్రమించి యథేచ్ఛగా పార్కింగ్‌లుచేస్తుంటారు. ప్రయాణికులను ఎక్కించుకునేందుకు పోటాపోటీన ప్రైవేట్ బస్సులు రహదారులను పూర్తిగా ఆక్రమించి అక్రమ పార్కింగ్‌లతో హాల్‌చల్ సృష్టిస్తున్నాయి. గంటల తరబడి రహదారులపై పార్కింగ్ చేయడంతో వాహనదారులు తీవ్ర ట్రాపిక్ జాంలో చిక్కుకుని నానా ఇక్కట్లకు గురవుతున్నారు. కూకట్‌పల్లి, హైదర్‌నగర్, నిజాంపేట చౌరస్తా, కెపిహెచ్‌బికాలనీ, భాగ్యనగర్‌కాలనీ జెఎన్‌టియూ వరకు రహదారులకు ఇరువైపులా అక్రమ పార్కింగ్‌లు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.



సాయంత్రం, రాత్రి సమయాల్లో ప్రైవేట్ టూరిస్ట్ బస్సుల్ని అయితే జాతీయ రహదారిపై అక్రమ పార్కింగ్ చేస్తున్నా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడంలేదు. ప్రధాన రహదారిపైనే కాకుండా ఏకంగా బస్టాప్‌ల్లో రోడ్లమీద ఎక్కడ పడితే అక్క పార్కింగ్ చేస్తున్నా పట్టించుకోవడంలో ట్రాపిక్ పోలీసులు నిర్లక్ష్యంతో వ్యహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారులపైనే కాకుండా ఏకంగా బస్టాప్‌ల్లో కూడా టూరిస్ట్ బస్సుల్ని తిష్టవేస్తున్నాయి. బస్టాప్‌ల్లో టూరిస్ట్ బస్సుల కారణంగా ఆర్టీసి బస్సులు బస్టాప్‌లకు రాలేని పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ అక్రమ పార్కింగ్ కారణంగా ప్రయాణికులు బస్సుల్ని ఎక్కడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. టూరిస్ట్ బస్సుల కారణంగా ఆర్టీసి బస్సుల్ని రోడ్లమీదనే నిలుపాల్సిన పరిస్థితి నెలకొంది.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మూసాపేట, మార్చి 12, ప్రభాతవార్త : రాపిడ్ బైక్‌పై వెళ్తూ వెనుక నుండి లారీ ఢీ కొట్టండతో ఓ మహిళ కిందపడి అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ సేటషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, మహిళ భర్త తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరి గుట్ట అస్‌బెస్టాస్ కాలనీలో నివాసం ఉంటున్న జెన్నీ డ్లిమా (45) ఆదివారం ఉదయం 11:15 గంటల ప్రాంతంలో ఆమె అత్తను చూడడానికి సంతోష్‌నగర్ ఈ.ఎస్.ఐ హాస్పిటల్‌కు రాపిడ్ బైక్ నంబర్ ఏపి02 సిజె2387పై బయలుదేరి వెళ్ళింది. మధ్యాహ్నం 12:20 గంటల సమయంలో ఆమె భర్త జాన్ ఫోన్ చేయగా పోలీసువారు ఫోన్ లిఫ్ట్ చేసి యాక్సిడెంట్ జరిగి, ఆ ప్రమాదంలో ఆమె చనిపోయినట్లు తెలిపారు. రాపిడ్ బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యంలో మూసాపేట మెట్రో స్టేషన్ ముందు పిల్లర్ నంబర్ 878 వద్ద లారీ నంబర్ టిఎస్36 టి5319 వెనకనుండి ఢీ కొట్టడంతో ఆమె కిందపడగా లారీ ఆమె తలపై నుండి వెళ్ళిపోవడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అజా గ్రత్తగా, నిర్లక్ష్యంగా లారీ నడిపిన డ్రైవర్ చిత్తరి మహేష్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జాన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



మృతి చెందిన జెన్నీ

## రంజాన్ మాసానికి సిద్ధమవుతున్న పాతబస్తీ

చార్మినార్, మార్చి 12 ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసం మరి కొద్ది రోజులలో ప్రారంభం కానున్నందున అప్పుడే పాతబస్తీలో రంజాన్ పండుగ వాతావరణం అలుముకుంది. ఈ నెల 22 లేదా 23వ తేదీ నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానున్నది. ముస్లింలకు రంజాన్ చాలా పెద్ద పండుగ కావటంతో హైదరాబాద్ పాతబస్తీకి చెందిన వ్యాపారులు పెద్ద ఎత్తున రంజాన్ పండుగకు సంబంధించిన వస్త్రాలు, రెడిమెడ్ దుస్తులుతో పాటు ఇతర వస్తువులను దిగుమతులు చేశారు. పాతబస్తీలోని దుకాణాలు, షాపులు. హోటళ్లను అందంగా తీర్చిదిద్దుతున్నారు. హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్, యాకుత్‌పుర, బహదూర్‌పుర, చాంద్రాయణగుట్ట, మలక్‌పేట్ నియోజకవర్గాలలో లక్షలాది మంది ముస్లిం మైనార్టీలు ఉన్నారు. గాజుల విక్రయాలకు ఎంతగానో ప్రసిద్ధి గాంచిన చార్మినార్ సమీపంలోని లాడ్‌బజార్ గాజుల దుకాణాల యజమానులు రంజాన్ మాసం సందర్భంగా ప్రత్యేకంగా పలు రకాల గాజులను తయారు చేయించారు. మసీదులలో పరిచే తివాచీలు, నమాజ్ టోపీలను మహ్మద్ క్యాప్‌మార్ట్‌తో పాటు పలు షాపులలో అమ్ముతున్నారు. రంజాన్ మాసంలో హాలీం విక్రయాలకు ప్రసిద్ధి గాంచిన పిస్తాహౌస్, షాగౌస్‌తో పాటు ఇతర హోటళ్ల యజమానులు హాలీం తయారు కోసం బట్టీలను ఏర్పాటు చేస్తున్నారు. చార్మినార్ పరిసర ప్రాంతాలలోని నైట్ బజార్ వ్యాపారులు సైతం రంజాన్ పండుగ సందర్భంగా వస్త్రాలు, చెప్పులు, ఇతర వస్తువులను పెద్ద ఎత్తున దిగుమతులు చేశారు.



పలు రకాల జానీ మాజ్‌లు

## బిజెపి పాలనలో శాశ్వత ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయింది

**సిపిఐ నేత కూననేని ఆరోపణ**

సైఫాబాద్, మార్చి 12 ప్రభాతవార్త: కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చిన తరువాత దేశ వ్యాప్తంగా అన్ని రంగాలలో పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య పెరిగిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు చెప్పారు. కార్మిక చట్టాలపై కేంద్ర ప్రభుత్వం విధ్వసంకర దాడి చేసి, కార్మికులకు అత్యంత గడ్డు పరిస్థితిని కల్పించిందన్నారు. ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఎఐటియుసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు '44 కార్మిక చట్టాలు, నాలుగు కార్మిక కోడ్'లపై కార్మిక నాయకుల అవగాహన సదస్సును ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మిక కోడ్ ఆర్‌ఎస్ యాదవ్ రచించిన ఆంగ్ల పుస్తకాన్ని వి.రాంనర్సింహారావు చేసిన తెలుగు అనువాదం కార్పోరేట్ శక్తుల చేతిలో కార్మిక వ్యతిరేక విధానాలలో లేబర్ కోడ్స్ తెచ్చిన కేంద్రం పుస్తకాన్ని కూనంనేని ఆవిష్కరించారు. ఈ సదస్సులో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాల్‌రాజ్, ఎండి యూసఫ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా, ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, పి.ప్రేమ్‌పావని పాల్గొన్నారు.




పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాంబశివరావు. చిత్రంలో బాల్‌రాజ్, యూసఫ్, నర్సింహా తదితరులు

## మహిళా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు

**విడు హైదరాబాద్ చాప్టర్‌ను ప్రారంభించిన జయేష్ రంజన్**

గచ్చిబౌలి, మార్చి 12 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం మహిళా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహానికి కట్టుబడి ఉందని, మహిళా పారిశ్రామికవేత్తలకు అవసరమైన అన్ని సదుపాయాలు, మద్దతు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో విధానంతో ముందుకు వస్తుందని తెలంగాణ ఐటిశాఖ కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. మాదాపూర్ హైటెక్స్‌లో నిర్వహిస్తున్న బిజినెస్ ఉమెన్ ఎక్స్‌పో-2023లో జయేష్ రంజన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చెన్నైకి చెందిన ఉమోన్ ఎంట్రపెన్యూర్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(విడు), పాన్ ఇండియన్ యాక్సిలరేటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న జయేష్ రంజన్ ఉమెన్ ఎంట్రపెన్యూర్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (విడు) హైదరాబాద్ ఛాప్టర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సింగిల్ విండో విధానంతో మహిళా పారిశ్రామికవేత్తలకు అండగా నిలుస్తుందన్నారు. బ్రాండింగ్, ప్యాకేజింగ్ వంటి సాధ్యమైన ప్రతి సహాయాన్ని అందజేస్తుందని తెలిపారు. గ్రామీణ మహిళలు, ప్రారిశ్రామికవేత్తలను ప్రొత్సహించేందుకు మండల స్థాయిలో సింగిల్ విండో సౌకర్యాన్ని అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళా సాధికారతలో ఇదో మైలురాయిగా నిలుస్తుందని, ఇప్పటికే ఈ విషయంలో బ్యాక్ ఎండ్ వర్క్ నడుస్తుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ ఐటి శాఖ మంత్రి కెటిఆర్ ఈ విషయాలను పంచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా దేశంలోని ప్రముఖ 100మంది వ్యాపారవేత్తలతో రూపొందించిన విజనరీ ఉమెన్ కలెక్టివ్ పుస్తకాన్ని జయేష్ రంజన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న రిపబ్లిక్ ఆఫ్ కజకిస్థాన్ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ ఆలీఖాన్ మాట్లాడుతూ తాను దౌత్యవేత్తకంటే ముందు వ్యాపారవేత్తనని అన్నారు. ప్రతి పురుషుడి విజయంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తుంటారని అన్నారు. భారతదేశంలో మాజీ ప్రధాని ఇంధిరాగాంధీ వంటి ఎందరో మహిళలు వ్యాపార, రాజకీయాల్లో రాణించారన్నారు. ఈ కార్యక్రమంలో విడో హైదరా బాద్ చాప్టర్ అధ్యక్షురాలు సంజనా, విడో వ్యవస్థాపకురాలు కాదాంబరి ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.




విజనరీ ఉమెన్ కలెక్టివ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జయేష్ రంజన్ తదితరులు

## మున్నూరుకాపుల సమైక్యతకై పాటుపడదాం

**తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహిళా నాయకులు**

ధర్నాచౌక్, మార్చి 12, ప్రభాతవార్త: మున్నూరుకాపుల సమైక్యతకు, సంక్షేమానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహిళా నాయకులు బండి పద్మ, గ్రేటర్ హైదరాబాద్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షురాలు డాక్టర్ కొత్త కృష్ణవేణి పిలుపునిచ్చారు. ఆదివారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని తెలగ, కాపు, బలిజ సంఘం కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలంతా బతుకమ్మ ఆటలు, పాటలతో విందు, వినోదాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి మున్నూరుకాపు మహిళా ప్రముఖులు, గ్రేటర్ హైదరాబాద్ లోని 24 నియోజకవర్గాలకు చెందిన మహిళా కన్వీనర్లు పాల్గొన్నారు.

**నేడు బోజగుట్ట వివేకానందనగర్‌లో**

## ఉచిత వైద్య శిబిరం

మెహిదీపట్నం, మార్చి 12, ప్రభాతవార్త : స్వర్గీయ దేవర కరుణాకర్ జ్ఞాపకార్థంగా జనహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోజగుట్ట వివేకానందనగర్‌లో సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర నాయకులు దేవర శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు దేవర వంశీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సేవా కార్యక్రమాలలో భాగంగా పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరంతో పాటు 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష మోడల్ ప్రశ్న పత్రాలు అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రము ఉంటుందని తెలిపారు.

## మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలి

చిక్కడపల్లి, మార్చి 12 ప్రభాతవార్త: మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందని తెలంగాణ యూనైటెడ్ క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్(టియుసిపిఏ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిషత్ తిమోతి, గోనె సాల్మన్‌రాజ్ అన్నారు. టియుసిపిఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మెథడిస్ట్ చర్చ్‌లో ఘనంగా నిర్వహించారు. మహిళా కమిటీ ప్రతినిధి సి.హేమలత, ఎం.శాలిని, కె.సునీత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అతిథులుగా అధ్యక్షుడు బిషప్ తిమోతి, సహాయ ఉపాధ్యక్షుడు మెన్నో జోయల్, ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్, సహాయ కార్యదర్శి బెనోని రిచర్డ్, కార్యవర్గసభ్యులు సురేశ్, మనోహరన్, ప్రమోద్ విల్సన్, బక్క ఏలియా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 60 నుంచి 90 సంవత్సరాలపైబడిన మహిళలను 'రాష్ట్రీయ అవార్డు'లతో సత్కరించి అభినందించారు. సీనియర్ దైవసేవకురాలు 90 సంవత్సరాల కె.సౌభాగ్యవతి(ములుగు జిల్లా వెంకటాపురం మండలం వాజేడు)లను ఘనంగా సత్కరించారు.

